ఆ క్షణం అతను ఎదుర గా వుంటే చాచి లెంపకాయ కొట్టాలని అనిపి చేదే—

ఆ బెర్త్‌వేపు చూడ్డాని అసహ్యంగా వుంది.

కోటూ బూటూ టైతూ శాండల్సూ— అట్టహాసంగానే వున్నాడు. రే హైద్రాబాద్‌లో ఏదో సెమినార్‌ట; "పేపరు చదువుతాట్ట!

బాగానే ప్రిపేరయి వచ్చి ట్టున్నాడు.

అతని వైదుష్యంచూసి ఆనందించాలా, కృషిచూసి మెచ్చుకోవాలా, లిపితనం చూసి చిరాకుపడాలా తేల్చుకోలేకవి తున్నాను. అతని వేపు; "కుపే"లో ఆ భాగం పు చూశా నొక సారి, అప్రయత్నంగా; తీక్ష ంగా.

అక్కడ వేలాడదీసిన కో టు పాకెట్లోంచి ఏదో విజిటింగ్ కార్డ్ ంటిది తొంగి చూస్తోంది.

ఆ క్షణం—

వీడు చెప్పేవన్నీ నిజమేనా—అసలు వీడు ప్రొఫెసర్ జగన్నాధమేనా—అని నా వృత్తి సహజమైన అనుమానం లెత్తి చూసింది, మరుక్షణం లేచి, లైటార్పి కార్డు తీశాను. అతను లేవటరీలోంచి వచ్చి తన పక్కమీన పడుకొన్నాడు.

నేను ఒక మూలుగు ము గ్గి, లేచి వచ్చి; బండి దిగి—లైటు దగ్గిర దువుకున్నాను, ఆ విజిటింగ్ కార్డుని.

అంతే.

నా అడుగులు రైల్వే పో సు ఆఫీసువేపు పడ్డాయి.

"ఎవరు కావాలి సర్?" డ్యూటీలోవున్న రక్షక్ అడిగాడు.

నా ఫొటో పాస్ చూపిం ను.

శెల్యూట్ చేశాడు. "దైవేండి, సార్!"

జగన్నాధం జేబులో దొ కిన విజిటింగ్ కార్డు నా చేతుల్లో వుంది. తిన్నగా ఫోన్‌దగ్గిర కెళ్లాను. కంట్రోల్ రూమ్ ఫోన్‌చేసి— "అర్జంటుగా హైదరాబాదుకి మెసేజ్ యివ్వండి!" అంటూ వివరా చెప్పాను.

"తమరెవరు సార్?" అ ంది అట్నుంచి గొంతు.

"బాస్టర్డ్! ఎవరో చెప్తే ంతకథ వింటా వన్న మాట!" అని అరిచాన .

"ఎక్స్‌క్యూజ్‌మి సార్. దుగో డియస్పి గారొచ్చారుసార్. వారితో మ ట్లాడండిసార్" అని వణికిండా కంఠం.

"రమ్మను!"

"హలో—"

"నేను రఘునాధరావుని; స్పెషల్ శెక్రె టరీ—హోం! అక్కడ డ్యూటీలో వున్న కాన్‌స్టేబుల్‌కి వివరాలు చెప్పాను. మెసేజ్ తక్షణం హైదరాబాదుకి చేరవెయ్యండి!" అని ఫోన్ పెట్టేశాను.

* * *

"అర్హతలుగాని, అనుభవంగాని (రెండూ గాని) వున్న అభ్యర్థులకు చక్కని సువర్ణావ కాశం! మీరు ఇరాక్, ఇరాన్, దుబాయ్— లలో ఎక్కడికైనా ఉద్యోగరీత్యా వెళ్లాలని అనుకొంటున్నారా? నెలకు ఐదువేలు అంతకు మించిన జీతం సంపాదించుకోవాలని కోరు కుంటున్నారా? అయితే వెంటనే; పాస్‌పోర్టు మొదలైన డాక్యుమెంట్ల సేకరణలో ఖర్చుల నిమిత్తం నూరు రూపాయలతో దరఖాస్తు చెయ్యండి—ప్రొఫెసర్ లోకనాధం-సువర్ణా ఏజన్సీస్ — 31-13-31; మహారాణిపేట; విశాఖపట్నం" అని—ఆరు నెలల క్రిందట పేపర్లో ప్రకటన పడ్డాది.

మా రెండో అబ్బాయి; ఎల్. ఎం. ఇ. పాసై; అన్నిటికీ పెట్టినట్టే దీనికీ పెట్టాడు, 'దరఖాస్తు.' నూరు రూపాయలూ కట్టాడు. వాడి స్నేహితులు ఒకరిద్దరితో కట్టించాడు కూడాను.

కొన్నాళ్ళయ్యాక ఉత్తరం రాశాడు; మా సంగతి ఏమయిందంటూనూ.

జవాబు లేదు—

మళ్ళీ రాసేడు—

ఊఁ హూఁ.

నాలుగునెలల కిందట అశోకన్ విశాఖ పట్నానికి బదిలీ అయినప్పుడు "ఇదేదో మా అబ్బాయిప్రయివేట్ కంప్లెయింట్....కొంచెం చూడు—" అని ఫోన్లో చెప్పాను.

అతను వైజాగ్‌లో జాయినైన వారం రోజుల్లో వొచ్చింది వుత్తరం: "అదేదో బోగస్ కంపెనీ సార్. మహారాణిపేట అం తిరిగినా ఆ హౌస్ నంబరే లేదు. అ రింగే తప్పు. అయితే పెద్దపెద్ద అంకెలు అదే నంబరును వేసి, సువర్ణా ఏజెన్సీస్ బోర్డు పెట్టిన ఇల్లు కనుక్కున్నాను. ఇప్పు ఆ బోర్డూలేదు; ఆ కంపెనీలేదు. వాళ్లకి బ్యాంక్‌లో ఆ పేరిట అకౌంట్ వుండే బ్యాంక్‌లో వెరిఫై చేశాను. కరెంట్ అకౌం ప్రొఫెసర్ లోకనాధం మేనేజింగ్ డైరెక్ట ఆపరేట్ చేశాడు. ముప్పయ్యేనిమిది వే డిపాజిట్ చేరింది. అంతా విత్‌డ్రా అకౌంట్ క్లోజ్ చేశారు."

* * *

సికింద్రాబాదు వచ్చేవరకు అలా మేలు కూర్చున్నాను. ఎందుకంటే;

విజయవాడలో నేను ఫోన్ చేసి రాగా "నా కోటుజేబులో ఒక విజిటింగ్ కా డాలి, ఇక్కడెక్కడైనా పడిపోయింది అంటూ అడిగాడు; వెతికాడు; జగన్నాధ.

సికింద్రాబాదులో నేను దిగిపోవాలి.

సికింద్రాబాదు స్టేషన్ దాటితే హైదరాబాదు స్టేషన్లో అతనికోసం మా వచ్చేస్తారు. మెసేజ్‌లో కంపార్టుమెం నెంబరు ఇచ్చాను.

బండి కదలబోతూవుండగా అతన్ని రించాను "జగన్నాధం!"

మూలిగాడు. కదల్లేదు.

"మిస్టర్ లోకనాధం!" గర్జించాను.

"ఎస్‌సార్" అంటూ లేచాడు. " దిగిపోతున్నారా?....చాలా కాలం తర్వా కలిశాము. ఎంతో సంతోషంగా వుంది మళ్ళీ కలుద్దాం!" అని చెయ్యి జాపాడు.

"అవును. ఈమాటు కొంచెం త్వరలో కలుద్దాం!" అన్నాను; నా బ్రీఫ్‌కేస్‌తో దిగిపోతూ. **

